పెద్దమ్మ గుడిలో చండీహోమం

పెద్దమ్మ ఆలయంలో చండీహోమంలో పాల్గొన్న భక్తులు

పాల్వంచ రూరల్, మార్చి 25: మండలంలోని కేశవాపురం, జగన్నాథపురం గ్రామాల మధ్య గల పెద్దమ్మతల్లి ఆలయ యాగశాలలో ఆలయ అర్చకులు సోమవారం చండీహోమాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఆలయం నుంచి యాగశాలకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. యాగశాలలో మండపారాధన, గణపతి పూజలు జరిపి చండీహోమం, పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ హోమంలో పాల్వంచ, కొత్తగూడెం, భద్రాచలం ప్రాంతాలకు చెందిన 32 మంది దంపతులు పాల్గొన్నారు. భక్తులకు అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదాలను అందించారు.

అన్నపురెడ్డిపల్లి, మార్చి 25: మండల కేంద్రంలోని శ్రీభ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో సోమవారం వైభవంగా చండీహోమం నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ మేనేజర్ వెంకటరమణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నేడు కంటి వైద్య శిబిరం

పాల్వంచ, మార్చి 25: స్థానిక పెన్షనర్స్ భవన్‌లో శరత్ కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు బ్రహ్మారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెన్షనర్లందరూ, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు, విద్యుత్ సంస్థలోని రిటైర్డ్ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎన్నికల నియమావళిని పాటించాలి

ఇల్లెందు, మార్చి 24: ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలని డీఎస్పీ ఎస్.చంద్రబాను అన్నారు. ఆదివారం స్థానిక ఐతా ఫంక్షన్ హాల్‌లో జరిగిన అన్ని పార్టీల నాయకుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని కోరారు.

చండ్రుగొండ, మార్చి 25: పార్లమెంటు ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఎస్సై మాచినేని రవి అన్నారు. సోమవారం రాజకీయ నాయకుల సమావేశంలో మాట్లాడారు. ఆధారాలు లేకుండా రూ.50 వేలకు మించి తీసుకెళ్లకూడదన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **అశ్వారావుపేట బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **పెమ్మరాజు సౌజన్య,** D/o: **పెమ్మరాజు అమృత రామారావు,** వయస్సు : 23 సం||లు, **వృత్తి** : విద్యార్థిని, నివాసం : ఇ.నెం. 11-79, ఆంధ్రాబ్యాంకు రోడ్డు, అశ్వారావుపేట పోస్టు, అశ్వారావుపేట గ్రామం, అశ్వారావుపేట మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రారు మరియు జిల్లా పరిషత్ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండల పరిషత్, కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ వారి ఇలాఖా, పేరాయిగూడెం గ్రామ పంచాయితీ, అశ్వారావుపేట గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా ఏ వార్డునకు, బ్లాకునకు సంబంధం లేకుండా ఇంటీరియర్‌గా వున్న ఖాళీ నివేశన స్థల సర్వే నెం. 1198/అ మింజుమలె ప్లాటు నెం. ఎ/34 దాఖలా 222.22 చ||గ||ల స్థలమునకు సరియగు 185.80 చ||మీ||లు, **డాక్యుమెంట్ నెం. : 3453/2018** గల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు** : ప్లాటు నెం. ఎ/51 దాఖలా స్థలము, ఆస్తి కొలత 40 అ||, **దక్షిణం** : ప్లాటు నెం. 35/ఎ దాఖలా స్థలము, ఆస్తి కొలత 50 అ||, **పడమర** : 24 అడుగుల వెడల్పు గల రోడ్డు, ఆస్తి కొలత 40 అ||, **ఉత్తరం** : కంచర్ల జగదీశ్వరరావు స్థలము, ఆస్తి కొలత 50 అ||.

పలివెల గణేష్ బాబు, అడ్వకేట్, కొత్తగూడెం.
సెల్ : 9849246278

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **అశ్వారావుపేట బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **సింహాద్రి మురళీ కృష్ణ,** S/o: **(లేటు) చలమారావు,** వయస్సు : 30 సం||లు, **వృత్తి** : వ్యాపార, **నివాసం** : ఇ.నెం. 1-2-151, జెండాల బజార్, పాత పాల్వంచ, పాల్వంచ మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రారు ఖమ్మం సబ్ రిజిస్ట్రారు వారి యిలాఖా కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం, పాల్వంచ మున్సిపల్ పరిధిలో చేరిన పాత పాల్వంచ జెండాల బజార్ యందు నేను నీకు దఖలు పరిచిన ఇ.నెం. 1-2-151 దాఖలా ఆర్.సి.సి. బిల్డింగ్ అందుకు అనుబంధమైన ఖాళీ స్థలం మొత్తం వైశాల్యం 554.00 చ||గ|| / 454.78 చ||మీ||, ఆర్.సి.సి. బిల్డింగ్ కట్టుబడి 300.00 చ||అ||, **డాక్యుమెంట్ నెం. : 6840/2021** సదరు ఆస్తికి హద్దులు : **తూర్పు** : లోగాని సురేష్ గారి ఇల్లు, **పడమర** : మున్సిపల్ రోడ్, **ఉత్తరం** : షేక్ గఫార్ గారి ఇల్లు, **దక్షిణం** : సదానందచారి గారి ఇల్లు.

పలివెల గణేష్ బాబు, అడ్వకేట్, కొత్తగూడెం.
సెల్ : 9849246278

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
SALE / RENT
★కొత్తగూడెం, విద్యానగర్ కాలనీలో 2.5 Floor, బిల్డింగ్ లీజు / అమ్మకమునకు కలదు. వివరాలకు సంప్రదించండి : సెల్ : 7013934012
KMM

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-1** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **జీనత్,** D/o : **కుహయుమ్,** W/o : **సర్వర్ మియా,** వయస్సు : 65 సం||లు, **వృత్తి** : గృహిణి, నివాసం : ఇ.నెం. 8-4-104, మోమినన్ బజార్, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా అష్యూరెన్సుల రిజిస్ట్రారు మరియు ఇల్లందు సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలోని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు మండలం, ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని నెంబర్ 2 బస్తీ ఏరియా నందు గల G.I Sheet Roof House, bearing H.No. 1-2-38, (PTIN NO: 1109007613) ఖాళీ స్థల యుక్తముగా మొత్తం విస్తీర్ణం 254.10 చ||గ|| = 212.49 చ||మీ||, నిర్మాణ వైశాల్యం G.I. Sheet Roof House : 90.00 చ||అ|| గలట్టి మరియు అందు గల సమస్త ఫిట్టింగ్స్ మరియు ఫిక్చర్స్ యుక్తముగా **డాక్యుమెంట్ నెం.986/2023,** గల స్థిరాస్తికను హద్దులు : **తూర్పు** : 10'-0'' వెడల్పు గల రోడ్డు, **పడమర** : 10'-0'' వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం** : అరుణ్ తివారీ గారి ఇల్లు, ఇ.నెం. 1-2-37, **దక్షిణం** : షరీపున్నీసా బేగం గారి ఇల్లు. ఇ.నెం. 1-2-39.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైనా సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

రామవరం: హోలీ వేడుకలో పిల్లల కేరింతలు

టేకులపల్లి: హోలీ వేడుకలో గంతులేస్తున్న పిల్లలు

సారపాక: నృత్యం చేస్తున్న పిల్లలు, పెద్దలు

అశ్వారావుపేట టౌన్: రంగు నీటితో తడిసి ముద్దయ్యారు

కొత్తగూడెం అర్బన్: రంగులు పూసుకున్న చిన్నారులు

లక్ష్మీదేవిపల్లి: రంగులు పూసుకున్న మహిళలు

భద్రాచలం: రంగులు చల్లుకున్న మహిళలు

చెమ్మకేళీల హోలీ..

'హోలీ హోలీర రంగ హోలీ.. చెమ్మకేళీల హోలీ..' అంటూ చిన్నా పెద్దా సందడి చేశారు. మానవ జీవితమే సప్తవర్ణాల శోభితమంటూ పరస్పరం రంగులు చల్లుకున్నారు. రంగుల పండుగ హోలీని జిల్లా ప్రజలందరూ ఆనందంగా జరుపుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇతర ప్రముఖులు పరస్పరం రంగులు పూసుకుంటూ వేడుకలు చేసుకున్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన వేడుకల్లో కలెక్టర్ ప్రియాంక పాల్గొన్నారు. సహచర మహిళా అధికారులకు, చిన్నారులకు రంగులు పూశారు. మహిళా అధికారులు కూడా కలెక్టర్‌తో మమేకమై ఆమెకు కూడా రంగులు పూశారు. పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన డప్పుల మ్యూజిక్‌కి ఎస్పీ రోహిత్‌రాజు. అదనపు ఎస్పీ సాయిమనోహర్, ట్రైనీ ఐపీఎస్ విక్రాంత్ సింగ్, డీఎస్పీలు స్టెప్పులు వేసి అందరినీ అబ్బురపరిచారు.ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ దంపతులు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేల్పుల విజేత తదితర అధికారులు కలెక్టర్ క్యాంపు కార్యాలయానికి వచ్చిన అంగన్‌వాడీ చిన్నారులతో సరదగా ఆడుకున్నారు. డీసీహెచ్ఎస్ రవిబాబు డప్పు కొడుతూ సంబురాల్లో పాల్గొన్నారు. **- నమస్తే తెలంగాణ, నెట్‌వర్క్**

మణుగూరు: పోలీస్‌స్టేషన్‌లో హోలీ సంబురం

చుంచుపల్లి: పిల్లల సంబురం

బూర్గంపహాడ్: రంగుల వేడుకకు రడీ అవుతున్న పిల్లలు

కరకగూడెం: హోలీ వేడుకల్లో చిన్నారులు

ఆళ్లపల్లి: హోలీ ఆడిన చిన్నారులు

మణుగూరు టౌన్: కేరింతలు కొడుతున్న బుడ్డోళ్లు

దుమ్ముగూడెం: హోలీ ఆడుతున్న పిల్లలు

ఎడ్యుకేషన్: ప్రకాశం మైదానంలో క్రీడాకారులు..

పాల్వంచ: హోలీ వేడుకల్లో నృత్యం చేస్తున్న యువత

గోటి తలంబ్రాలతో రాముని చెంతకు

గోటి తలంబ్రాలతో పాదయాత్రగా వస్తున్న భక్త బృందం

దుమ్ముగూడెం, మార్చి 25: మండల పరిధిలోని నర్సాపురంలో కొలువైన ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం(చిన్న అరుణాచలం) వ్యవస్థాపకుడు శివనాగస్వామి ఆధ్వర్యంలో సోమవారం భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయానికి గోటి తలంబ్రాలతో పాదయాత్రగా బయలుదేరారు. మండలంలోని డబ్ల్యు రేగుబల్లిలో జెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో సాగిన ఈ పాదయాత్రలో రాణి, సావిత్రి, సరోజిని, సుధారాణి, నాగేశ్వరి, రత్నకుమారి, వెంకటరమణ, భక్తులు పాల్గొన్నారు.

భద్రాచలం, మార్చి 25: భద్రాద్రి రామయ్యకు తిరుమల తిరుపతి సేవాకుటుంబం సోమవారం కోటి గోటి తలంబ్రాలను సమర్పించింది.

అశ్వారావుపేట రూరల్, మార్చి 25: మండలంలోని కొత్తూరు గ్రామ మహిళలు గోటి తలంబ్రాలను భద్రాచలం ఆలయ అధికారులకు సోమవారం అందజేశారు.

రామ భక్తులకు మజ్జిగ పంపిణీ

లక్ష్మీదేవిపల్లి, మార్చి 25: ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ (ఐఎస్‌జీఎఫ్) ఉమెన్స్ గిల్డ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామ భక్తులకు సేవా కార్యక్రమం నిర్వహించారు. సోమవారం కొత్తగూడెం గణేశ్ టెంపుల్ నుంచి భద్రాచలం రాములవారి సన్నిధికి గోటి తలంబ్రాలతో బయల్దేరి వెళ్తున్న భక్తులకు మండలంలోని ఇల్లెందు క్రాస్‌రోడ్డు సమీపంలో ఉన్న పోచమ్మతల్లి ఆలయం వద్ద మజ్జిగ ప్యాకెట్లు, అరటిపండ్లు పంపిణీ చేశారు. కమిటీ బాధ్యులు లోగాని శ్రీనివాస్, ఖాసీం, డాక్టర్ నూరి మెహరున్నీసా, శ్వేత, సోనా, కనకదుర్గ, మేకల జ్యోతిరాణి, బొడ్డు శ్రీనివాస్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అల్పాహారం

భద్రాచలం, మార్చి 25: భద్రాచలం సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో సోమవారం నిర్వహించిన వసంతోత్సవం, డోలోత్సవం వేడుకలకు విచ్చేసిన 4 వేల మంది భక్తులకు ప్రముఖ సమాజ సేవకుడు, దుర్గా స్వీట్స్ అధినేత బిర్రు సుధాకర్ స్థానికుల సహకారంతో అల్పాహారం అందజేశారు. సీహెచ్ జోగారావు, సాకేత్, మణికంఠ, సురేంద్ర పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశానికి నేడు ఎంపిక

పాల్వంచ రూరల్, మార్చి 25: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కిన్నెరసాని బాలురు, కాచనపల్లి బాలికల క్రీడా పాఠశాలల్లో ఐదో తరగతిలో ప్రవేశానికి ఈ నెల 26, 27 తేదీల్లో విద్యార్థులకు తుది ఎంపికలు నిర్వహించనున్నట్లు క్రీడల అధికారి గోపాల్‌రావు సోమవారం తెలిపారు. ఈ నెల 5, 6 తేదీల్లో టెస్ట్ ద్వారా అర్హులను ఎంపిక చేశామని, వీరికి 26, 27 తేదీల్లో తుది ఎంపికలు నిర్వహిస్తామని అన్నారు. అందులో ఉత్తీర్ణత సాధించిన వారికి 5వ తరగతిలో ప్రవేశానికి అవకాశం కల్పించనున్నట్లు వివరించారు. బాలబాలికలు తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సకాలంలో హాజరు కావాలని సూచించారు.

పేద ముస్లింలకు బియ్యం పంపిణీ

కరకగూడెం, మార్చి 25: రంజాన్ పండగను పురస్కరించుకుని మండలంలోని పేద ముస్లింలకు సోమవారం ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ ఆఫ్ సికింద్రాబాదుసభ్యులు షేక్ సోంద్‌పాషా 10 క్వింటాల బియ్యాన్ని అందజేశారు.

సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ

మణుగూరు టౌన్, మార్చి 25: మండల కేంద్రంలోని కూనవరంలోని రామాలయంలో కోదండ రామ, సీతా, లక్ష్మణుల వారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం సోమవారం వైభవంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠలో ఎమ్మెల్యే పాయం హాజరై పూజలు చేశారు.

అల్లూరి సీతారామరాజు కాలనీలో..

అశ్వారావుపేట టౌన్, మార్చి 25: పట్టణంలోని జంగారెడ్డిగూడెం రోడ్డులోని అల్లూరి సీతారామరాజు కాలనీలో సోమవారం శ్రీసంకటహర విఘ్నేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ పూజా కార్యక్రమాలను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

సంబురాల్లో విషాదం.. యువకుడు మృతి

లక్ష్మీదేవిపల్లి, మార్చి 25: హోలీ సంబురాల్లో విషాదం చోటుచేసుకుంది. వాగులో దిగాక కాలు జారడంతో ఓ యువకుడు మృతిచెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. భద్రాద్రి జిల్లా చుంచుపల్లి మండలం రామాంజనేయ కాలనీకి చెందిన మోకాళ్ల రాంబాబు (25) ఆటో డ్రైవర్. హోలీ సందర్భంగా స్థానికులతో కలిసి సోమవారం ఉదయం హోలీ ఆడాడు. ఆ తరువాత ఇంటికి వెళ్లిపోయాడు. తరువాత అదే గ్రామానికి చెందిన మరో ముగ్గురు యువకులు అతడి ఇంటికి వెళ్లారు. అందరూ కలిసి అక్కడ మద్యం తాగారు. అనంతరం స్నానం చేసేందుకు అదే జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం సాటివారిగూడం సమీపంలోని మొర్రేడు వాగు వద్దకు వెళ్లారు. మద్యం మత్తులో ఉన్న రాంబాబు వాగులో దిగడంతోనే ఒక బండపై కాలు పెట్టాడు. అది జారడంతో లోతులోకి మునిగి మృతిచెందాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా ఆస్పత్రికి తరలించారు.

పంచాయతీ కార్యాలయంలో చోరీ

అశ్వారావుపేట, మార్చి 25: పేరాయిగూడెం పంచాయతీ కార్యాలయంలో దుండగులు చోరీకి పాల్పడ్డారు. పంచాయతీ కార్యదర్శి శ్రీరామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. పంచాయతీ స్టోర్ రూమ్ తాళాలను దుండగులు సోమవారం తెల్లవారుజామున ధ్వంసం చేసి రూ.80 వేలు విలువ గల 4 పాత మోటర్లు, ఇతర సామగ్రి ఎత్తుకెళ్లారు. చోరీ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

శ్రీ వేంకటేశ్వర కల్యాణోత్సవం

భద్రాచలం, మార్చి 25: పట్టణంలోని వేంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు దంపతులు దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. హోలీ పౌర్ణమిని పురస్కరించుకొని స్వామివారికి అర్చకులు కల్యాణం జరిపారు. కార్యక్రమంలో బండారు కృష్ణయ్య, కటుకూరి హరిబాబు, గంటా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు టౌన్, మార్చి 25: మండల కేంద్రంలోని రామానుజవరంలో సంతాన వేణుగోపాలస్వామి కల్యాణ మహోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. స్వామి వార్లకు తహసీల్దార్, రామనుజవరం ప్రత్యేకాధికారి రాఘవరెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. అదేవిధంగా మణుగూరు మునిసిపాలిటీలోని శివలింగాపురం ఏరియాలో వేణుగోపాలస్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కల్యాణానికి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

సారపాక, మార్చి 25: బూర్గంపాడు మండలంలోని ఇరవెండిలో ఉన్న సంతాన వేణుగోపాలస్వామి తిరుకల్యాణం సోమవారం కనుల పండువగా జరిగింది. తాళ్లూరి ట్రస్టు చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్యతో పాటు ఎన్నారైలు డాక్టర్ అనితారాణి-గొట్టిపాటి ప్రవీణ్‌కుమార్, ట్రస్టు డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ-విజయ రేణుక దంపతులు పట్టువస్త్రాలు సమర్పించగా అర్చకులు వైభవంగా కల్యాణాన్ని నిర్వహించారు.

అశ్వాపురం, మార్చి 25: మండల పరిధిలోని సండ్రలబోడు గ్రామంలో బండ్లసిరిగుట్టపై కొలువైన శ్రీదేవి భూదేవి సమేత అభయ వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. తుళ్లూరి బ్రహ్మయ్య, ముత్తినేని సుజాత, ఓరుగంటి భిక్షమయ్య పాల్గొన్నారు.

చర్ల, మార్చి 25: మండలంలోని లక్ష్మీకాలనీ పంచాయతీ దేవానగరం కొండగుహలో కొలువైన శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామివారి కల్యాణాన్ని సోమవారం అర్చకులు అత్యంత వైభవంగా జరిపించారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి వేలాదిమంది భక్తులు కల్యాణానికి హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పర్ణశాల, మార్చి 25: మండల పరిధిలోని సున్నంబట్టి గ్రామంలో ఉన్న వేంకటేశ్వరస్వామి వారి కల్యాణాన్ని అర్చకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. కల్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. కొండ కృష్ణబాబు, పిన్నింటి స్వాతి, అర్జున్, ప్రభాకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి, మార్చి 25: అన్నపురెడ్డిపల్లి బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం ఆలయంలో యజ్ఞాచార్యులు గిరిధరాచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

భద్రాచలం: స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే వెంకట్రావు దంపతులు

అశ్వాపురం: పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పాయం

రాధాకృష్ణుల కల్యాణం

ఇల్లెందు రూరల్, మార్చి 25: మండల పరిధిలోని కొమరారంలోని రాధాకృష్ణుల ఆలయంలో ఆలయ నిర్వాహకురాలు కోరం కోటమ్మ ఆధ్వర్యంలో స్వామివారికి కల్యాణం నిర్వహించారు. కోటమ్మ మాట్లాడుతూ.. 40 సంవత్సరాలుగా హోలీ రోజున రాధాకృష్ణుల కల్యాణం నిర్వహిస్తున్నామన్నారు.

కానిస్టేబుల్ సాహసం.. ముగ్గురికి ప్రాణదానం

మణుగూరు టౌన్, మార్చి 25: ఓ కానిస్టేబుల్ సాహసంతో ముగ్గురి ప్రాణాలు నిలిచాయి. మణుగూరు మండలంలోని కొండాయిగూడెంలో జరిగింది. మణుగూరు పట్టణం సుందరయ్యనగర్‌కు చెందిన తాటికొండ మహేశ్, కిలారి నాగరాజు, ఎస్.అశోక్ స్నేహితులతో కలిసి సోమవారం హోలీ పండుగ జరుపుకొన్నారు. మధ్యాహ్నం దాటిన తర్వాత అందరూ కలిసి పట్టణ శివారులోని కొండాయిగూడెం గోదావరి తీరానికి వెళ్లారు. ఈత కొడదామని నదిలోకి దిగి ప్రమాదవశాత్తు మహేశ్, నాగరాజు, అశోక్ గల్లంతయ్యారు. మణుగూరు పోలీస్‌స్టేషన్ నుంచి సమాచారం అందుకున్న వినయ్ అనే కానిస్టేబుల్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. నదిలోకి దిగి గల్లంతైన ముగ్గురు యువకులను కాపాడారు. ముగ్గురి ప్రాణాలు కాపాడిన ఆ సాహస కానిస్టేబుల్‌ను స్థానికులు అభినందించారు.

గోదావరి ఒడ్డున యువకులతో కానిస్టేబుల్ వినయ్

ఆకతాయిల దుశ్చర్య

టేకులపల్లి, మార్చి 25: మండలంలోని సుక్కాలబోడు పంచాయతీలో నిర్మించిన బేతంపూడి రైతు క్లస్టర్ కార్యాలయానికి ఆదివారం రాత్రి కొందరు ఆకతాయిలు నల్లరంగు వేశారు. దీనిపై వ్యవసాయశాఖ అధికారులు పోలీసుకు ఫిర్యాదు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన రైతువేదిక కార్యాలయంపై ఆకతాయిలు నల్లరంగు వేయడంపై అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

బోర్లు ఏర్పాటు

బూర్గంపహాడ్, మార్చి 25: షిలోహు మినిస్ట్రీస్ హైదరాబాద్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో బోరింగ్ పంపుల ఏర్పాటు పనులను వ్యవస్థాపకుడు ఫాస్టర్ మోజెస్ ములక ప్రారంభించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రార్థనా మందిరాల్లో నీటివసతుల సదుపాయం నిమిత్తం 15 బోరింగ్ పంపులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సభ్యులు చింతల ప్రవీణ్‌కుమార్, స్టీవ్ ఎలియట్ ములక, షాలోమ్ రాజు, భద్రాచలం, బూర్గంపహాడ్ పాస్టర్లు మోతుకూరి సైమన్, పెద్దారావు, టి.మహిమకుమార్ పాల్గొన్నారు.

అశ్వారావుపేట, మార్చి 25: మండలంలోని కొత్తూరులో తాగునీటి సమస్య పరిష్కారానికి సోమవారం బోరు నిర్మాణ పనులను ప్రారంభించారు. బోరు నిర్మాణం పూర్తయిన తర్వాత పైప్ లైన్‌కు అనుసంధానం చేస్తామని ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ సలీమ్ తెలిపారు.

కనీస వేతనం చెల్లించాలి

ఇల్లెందు రూరల్, మార్చి 25: కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి అన్నారు. సోమవారం సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో సీఎస్‌పీ బస్తీ, సీహెచ్‌పీ, ఎస్అండ్‌పీసీ కార్యాలయాల్లో జరిగిన సమావేశాల్లో మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు.

జంగిల్ కటింగ్ పనులు షురూ

అశ్వారావుపేట టౌన్, మార్చి 25: పట్టణంలోని ప్రధాన రహదారులకు ఇరువైపులా పేరుకుపోయిన ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కల తొలగింపు పనులను ఆర్అండ్‌బీ అధికారులు సోమవారం చేపట్టారు.

జాతరలో ప్రత్యేక పూజలు

దమ్మపేట, మార్చి 25: మండల పరిధిలోని ముద్దులగూడెం క్రాస్ రోడ్డులోని ఏకులపోతమ్మ అమ్మవారి జాతర సందర్భంగా మూడు రోజులుగా ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. సోమవారం చివరి రోజు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

శంకర్‌రావు మృతికి నివాళి

దమ్మపేట, మార్చి 25: బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దొడ్డా రమేష్ తండ్రి శంకర్‌రావు (70) అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతిచెందారు. అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, దమ్మపేట జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు సోమవారం శంకర్‌రావు మృతికి నివాళి అర్పించి, రమేష్ కుటుంబానికి సంతాపం తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

పినపాక, మార్చి 25: మండల కేంద్రంలోని ఏడూళ్లబయ్యారం పంచాయతీ పోతిరెడ్డిపల్లికి చెందిన దస్తగిరి (39) అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి మృతుని కుటుంబానికి సోమవారం ఆర్థిక సాయం అందజేశారు.

కమ్మ సేవాసమితి కమిటీ ఎన్నిక

చుంచుపల్లి, మార్చి 25: కమ్మ సేవా సమితి 2024-25, 2025-26 సంవత్సరానికి గాను నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బిక్కసాని నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా పీవీ వర్ధన్‌రావు, ప్రసాద్, వీరేంద్ర చౌదరి, రవీంద్రకుమార్, కార్యదర్శిగా కోటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీగా సాంబశివరావు, కృష్ణమోహన్, కృష్ణయ్య, ట్రెజరర్‌గా శ్యాంసుందర్, మరో 20 మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు.

అనుచిత వ్యాఖ్యకు ఖండన

కరకగూడెం, మార్చి 25: నేతకాని కులంపై అనుచిత వ్యాఖ్యలు మానుకొని క్షమాపణ చెప్పాలని ఆ సంఘం రాష్ట్ర నాయకులు జాడి నాగరాజు, ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో వారు మాట్లాడారు. ఇటీవల గోదావరిఖనిలో సంఘంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన గుమ్మడి కుమారస్వామి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

మణుగూరుటౌన్, మార్చి 25: మణుగూరు మండలం ఉడతానేని గుంపు గ్రామానికి చెందిన యాపా శ్రావణ్‌కుమార్ (17) సోమవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శ్రావణ్‌కుమార్ ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. తల్లి ఫిర్యాదుతో కేసు నమోదైంది.